ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.04.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ నేతృత్వంలోని అవకాశవాద కూటమికి దేశాన్ని అప్పగించవద్దని ప్రధానమంత్రి, BJP సీనియర్ నేత, నరేంద్ర మోదీ రాజస్థాన్ ఎన్నికల సభలో కోరారు.
2. పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని సీనియర్ బిజేపి నాయకుడు, కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు.
3. గత ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.7 శాతం మేరకు పెరిగాయి.
4. IPL క్రికెట్ లో చండి గడ్ లో ఇంకొద్ది సేపట్లో జరిగే match లో Punjab Kings, Gujarat Titans తో తలపడుతుంది.

PM RALLY – JALORE:

దేశం అభివృద్ధి కోసం తాను అంకితభావంతో పని చేస్తున్నానని సీనియర్ బిజెపి నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. రాజస్థాన్ లోని జాలోరె (JALORE) లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ... మహిళల జీవనాన్ని సులభతరం చేసే విధంగా ఎల్.పి.జి కనెక్షన్లు, ఇంటి దగ్గర మరుగుదొడ్ల నిర్మాణం వంటి సౌకర్యాలు కల్పించే పథకాలపై కేంద్ర ప్రభుత్వం పని చేసిందని అన్నారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కూటమి అవకాశవాద కూటమి అని, వారికి దేశాన్ని అప్పగించవద్దని మోదీ అన్నారు. రాజస్థాన్ లో  నీటి సమస్య గురించి పేర్కొంటూ, సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు  తీసుకుంటోందని అన్నారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా నీటి ప్రాజెక్టులను పెండింగ్ లో ఉంచిందని మోదీ ఆరోపించారు. రాజస్థాన్ తో గల పాత సంబంధాలను గుర్తు చేస్తూ, తాను గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కూడా నీటి సమస్య పరిష్కరించడానికి ప్రయత్నించానని అన్నారు. రైతుల పురోగతి కోసం శ్రీ అన్నా పేరుతో ముతక ధాన్యాలకు ఇచ్చిన అంతర్జాతీయ గుర్తింపు గురించి కూడా ప్రస్తావించారు. జాలోరె – సిరోహి ప్రాంతం గురించి ప్రస్తావిస్తూ, యువతకు పర్యాటక రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కూడా ఈ సమావేశానిక హాజరయ్యారు. జాలోరే లోక్ సభ స్థానానికి బిజెపి అభ్యర్థిగా లుంబారం చౌదరిని నియమించగా, కాంగ్రెస్ ఈ స్థానానికి మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడైన వైభవ్ గెహ్లాట్ కు టిక్కెట్ ఇచ్చింది. ఈ సాయంత్రం మోది బాన్స్ వాడాలో జరిగే ఎన్నికల ర్యాలీలో కూడా పాల్గొంటారు. రాజస్తాన్ లో ఈ నెల 26న రెండవ విడతలో లోక్ సభ ఎన్నికలకు ఓటింగ్ జరగనుంది.

రాజనాథ్ ర్యాలీ:

పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్  ప్రభుత్వం అరాచక చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నదని ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ పై సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు.  నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్ఆర్సి) సమస్యకు సంబంధించి ముర్షీబాత్ వలస కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని మమతను

ఆయన విమర్శించారు. ముర్షిబాద్ జలంగిలో జరిగిన బహిరంగ సభలో ఆ నియోజకవర్గం అభ్యర్థికి మద్దతుగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశ్చిమబెంగాల్లో పలు అభివృద్ధి పథకాలను అమలుపరిచిందని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం మతం పేరిట ప్రజలను విడదీస్తోందని, బిజేపి అందుకు పూర్తిగా వ్యతిరేకమని రాజనాథ్సింగ్ అన్నారు బీఎస్పీ పార్టీ ఈ రోజు ఘజియాబాద్ లో లోక్ సభ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి హాజరై మాట్లాడారు. వ్యాక్చాతుర్యం ఇప్పుడు పనికిరాదని ప్రజలకు వాస్తవాలు తెలుసనీ అన్నారు. కేంద్రంలో మళ్ళీ బిజెపి అధికారంలో రాబోదని అన్నారు. ఉచిత రేషన్ ప్రజలకు మేలు చేయడం లేదని కేవలం ఉద్యోగ కల్పన ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రస్తుత బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారీ ఆలోచనలు కుల, మతపరమైన ప్రభుత్వ విధానాలు రైతులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లేదని, మెరుగైన విద్యా విధానాలు లేవని అన్నారు. మతపరమైన రాజకీయాలకు ప్రజలు తమ ఓటుతో గుణ పాఠలు చెబుతారని హెచ్చరించారు.

BJP-NADDA:

గత పదేళ్ళలో బిజెపి స్థిరమైన ప్రభుత్వాన్ని కల్పించడంతో ట్రిపుల్ తలాక్ రామాలయ నిర్మాణం వంటి అనేక కీలక అంశాలను ఒక కొలిక్కి తీసుకు రాగలిగిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈరోజు చెప్పారు బుల్ దాన జిల్లాలో సంగ్రం పూర్ తాలూకాలో బిజెపి అభ్యర్థి తరఫున ప్రచారం చేస్తూ ఆయన గత పదేళ్ళలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఏకరువు పెట్టారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఐదు కోట్ల మంది పౌరులకు పక్కా ఇళ్లను ఇచ్చారని మంచినీరు విద్యుత్ కనెక్షన్ ఉచిత రేషన్ వంటి అనేక కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు.

EV. CONGRESS- CEC:

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించింది పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ సీనియర్ నాయకుడు ఈ

సమావేశంలో పాల్గొన్నారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నేతలకు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

BJP TELUGU MANIFESTO:

మన మోది గ్యారంటీ పేరుతో రూపొందించిన బిజెపి మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ తో కలిసి ఈ రోజు ఆవిష్కరించారు. మూడు కోట్ల ఇళ్లు, పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్, 20 లక్షల రూపాయల ముద్రా రుణాలు, అవసరమైనప్పుడు కనీస మద్దతు ధర సవరణ, ఉచిత రేషన్ మరో ఐదేళ్లు పొడిగింపు వంటి 14 కీలకమైన హామీలు ఈ మ్యానిఫెస్టోలో వున్నాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... అవకాశాలు లేని, అట్టడుగున వున్న యువత, మహిళలు, పేదలు, రైతుల అభ్యున్నతికి పార్టీ కృషి చేస్తోందన్నారు.

POLLS:

చత్తీస్ గడ్ జిల్లాలో బస్సు బోల్తాపడి ఎన్నికల విధుల నిర్వహణ కోసం వెళ్తున్న మధ్యప్రదేశ్కు చెందిన తొమ్మిది మంది పోలీసులు తీవ్రగాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ రోజు తెల్లవారుఝామున ఈ ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్ మరో చిన్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో ఈ దుర్ఘటన జరిగింది. మొదటి విడత ఎన్నికల విధులను పూర్తిచేసుకుని రెండవ విడత విధుల నిమిత్తం ప్రయాణం చేస్తుండగా బస్తర్ జిల్లాలోని భీమిలి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలియజేశారు.

ODISHA FIRES:

ఒడిస్సా లోని సిమిల్ పాల్ అడవులలో మంటలు చెలరేగాయి. మయూర్ భంజ్ జిల్లాలోని పెద్ద పులుల సంరక్షణ కేంద్రంలో దట్టమైన వడగాలులతో కూడిన వేడి వాతావరణం నెలకొంది. సిమిల్ పాల్ టైగర్ రిజర్వులో సుమారు 31 చోట్ల మంటలు చెలరేగడాన్ని అటవీ అధికారులు గుర్తించారు. మంటలను ఆర్పేందుకు కావలసిన ఉపకరణాలతో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన

తక్షణ చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలోని అగ్నిరాజుకునే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ పూర్తితరహా సిబ్బందిని, అగ్నిమాపక దళాలను అటవీ అధికారులు నియోగించారు. ఒరిస్సా రాష్ట్ర విపత్తు నివారణ చర్య సిబ్బంది కూడా ప్రమాద స్థలాలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని అంగూల్ అటవీ విభాగంలోని చాలా ప్రదేశాల్లో కూడా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నట్లు నివేదికలు చేరాయి. రాష్ట్రంలో వీస్తున్న తీవ్ర వడగాలుల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యాహ్నం ఝార్సుగూడ కియోంఝర్ ప్రాంతాలలో 43.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది.

DIRECT TAX COLLECTION:

2023 24 ఆర్థిక సంవత్సరంలో మనదేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.7% మేరకు పెరిగి 19 లక్షల 58 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ పన్ను వస్తువులు 16 లక్షల 64 వేల కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు 1,35 వేల కోట్ల రూపాయల మేరకు పెరిగినట్లు కూడా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేస్తుంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో నిక్కర ప్రత్యక్ష పన్ను వసూళ్లకు బడ్జెట్ అంచనాలను 18 లక్షల 23 కోట్ల నిర్ధారించగా దానిని 1945 వేల కోట్ల రూపాయలకు సవరించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది 2023 24 సంవత్సరంలో స్థూల పన్ను వసూళ్లు కూడా 18న్నర శాతం మేరకు పెరిగాయి.

ISRAEL- AIRSTRIKE:

పశ్చిమాసియాలోని దక్షిణ గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ జరిపిన రెండు విమాన దాడుల్లో నిన్న రాత్రి 18 మంది మరణించారు. మృతుల్లో 14 మంది పిల్లలు ముగ్గురు మహిళలు ఉన్నట్లు పాలస్తీనా ఆరోగ్య అధికారులు దృవీకరించారు మొదటి దాడిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించారని రెండవ దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 13 మంది పిల్లలు ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది. అంతకు ముందు అమెరికా సర్వ ప్రతినిధి సభ ఇజ్రాయిల్ కు 2600 కోట్ల డాలర్ల సహాయాన్ని ప్రకటించగా

అందులో 900 కోట్ల డాలర్లను గాజా ప్రాంతంలో మానవతా సహాయం అందించేందుకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది ఇజ్రాయిల్ దాదాపు ప్రతిరోజు రఫా ప్రాంతంలో విమాన దాడులు కొనసాగిస్తుండగా ఉన్న జనాభాలో దాదాపు సగం మంది అదే ప్రాంతంలో తలదా చుకోవడంతో మృతుల సంఖ్య ఎక్కువగా నమోదవుతుంది.

IPL CRICKET:

IPL Cricketలో ఈరోజు Kolkata Knight Riders Royal Challengers Bengaluruతో కోల్కతా లో తలపడుతోంది. ఇంకొద్ది సేపట్లో Punjab Kings Gujarat Titansతో చండి gadhలో తలపడతారు.